మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి : 01 సంచిక :130 | గురువారం 10 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-




## మోదీ ఏదో ఒకరోజు
# దేశాన్ని అమ్మేస్తాడు
### : మల్లికార్జున్ ఖర్గే

ప్రధాని నరేంద్ర మోదీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తాడని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక ఆర్థికవ్యవస్థ లో ఇప్పుడు గుత్తాధిపత్యం రాజ్యమేలుతోందని, ప్రభుత్వ ఆస్తులన్నింటిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారని ఆయన ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు.

2 లో



# కేసీఆర్‌ది సాగు భాష..
## రేవంత్‌ది చావు భాష - హరీష్ రావు

- సంక్షేమ పథకాలను మూలన పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- కేసీఆర్ తెలంగాణని నిలబెట్టారు, రేవంత్ పడగొట్టారు
- దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుణ్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రజతోత్సవ సభను విజయవంతం చేయండి: బీఆర్ఎస్ కార్యకర్తలకు హరీష్ రావు పిలుపు



దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుణ్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయంతం చేయాలని సంగారెడ్డిలో బీఆర్ఎస్ కార్యకర్తలకు హరీష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డిలో బీఆర్ఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రం మొత్తం ప్రస్తుతం కేసీఆర్ వైపు చూస్తోంది. రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైంది. ఎల్ఆర్ఎస్ పేరుతో వసూళ్లు చేస్తున్నారు. జీవో 58,59ను కాంగ్రెస్ ప్రభుత్వం బొంద పెట్టింది. రైతు రుణమాఫీ, 4వేల ఫించను సహా సంక్షేమ పథకాలన్నీ మూలన పడ్డాయి.

2 లో

## టైమ్, డేట్, ప్లేస్ చెప్పు'..

- కడియం శ్రీహరి సవాల్‌ను స్వీకరించిన రాజయ్య



2 లో

## సన్న బియ్యంతో
# సమస్యలన్నీ తీరేనా..?

-అర్భాటం చేస్తూ హామీలన్నీ తుంగలో తొక్కే ప్రయత్నమా..
-చేసింది గోరంతా.. ప్రచారం కొండంత




2 లో

**క్రాంతిన్యూస్ ప్రత్యేక కథనం**

గతంలో ఇచ్చిన దాంట్లో కిలో బియ్యం పెంచింది లేదు.. కొత్త రేషన్ రేషన్ కార్డు లు ఇచ్చింది లేదు. ప్రచార ఆర్బాటం పై ఉన్న ఆలోచన, ప్రజాప్రయోజనాలపై కరవైంది. సొమ్ము ఒకడిది సోకు ఒక్కడిది అన్నట్లు మారింది రాష్ట్ర ప్రభుత్వ తీరు. రేషన్ బియ్యం అందించేందుకు 80 శాతం మా నిధులు అందిస్తున్నామని కేంద్రం చెబుతుండగా అదేం చేపోయకుండానే దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందుస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం అనేక మందిని విస్మయానికి గురిచేస్తుంది.

ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజల్లోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ఆ పథకాల్లో కొన్నింటినైనా అమలు చేయకుండా ఓ సాధారణ మార్పు చేసినంత మాత్రానా మొత్తం మారిపోతుందననే ఆలోచన చేయడం విచారకరం. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఒక్కో వ్యక్తికి 6 కిలోలు ఇస్తుంది. ఒక్కో మహిళకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పింది, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు గతంలో ఇచ్చే డబ్బుల కంటే అదనంగా తులం బంగారం ఇస్తామని చెప్పింది. ఇవే అందితే ప్రతీ పేదవాడు ఎన్ని కిలోల బియ్యం కొనుగోలు చేసే శక్తి పెరుగుతుందో ఆలోచించడం మరిచింది ప్రజా ప్రభుత్వం. పేరులో ప్రజా ప్రభుత్వం అన్నంత మాత్రాన ప్రజల గురించి ఏమాత్రం ఆలోచించడం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. తామేదో గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టామంటూ సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి భోజనాలు చేసి ఆర్భాటాలు సృష్టిస్తున్నారు తప్ప ప్రజలకు ఒరిగేది మాత్రం లేదని గుర్తించడం లేదు. ప్రచారంపై ఉన్న సోకు ప్రజా సమస్యలపై లేదని అపవాదును మూటగట్టుకుంటుంది ప్రభుత్వం. ఎన్నో రకాల బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నామ మాత్రపు పనులు చేస్తూ తమది ప్రజా ప్రభుత్వం అన్నంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. రాజకీయాలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నాలే తప్పా ప్రజల ఉన్నతి గురించి ఆలోచనే ప్రభుత్వం మర్చిపోయింది.

## సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే..
# తెలంగాణ బతుకు సున్నా : కేటీఆర్



2 లో

జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు.

సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు.

## రేవంత్ పంపిన బిల్లుపై
# కేంద్రం చర్యలు తీసుకోవట్లేదు: రాహుల్ గాంధీ

దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు.

"చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల




2 లో

సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం.

## నేటిమాట

"ఆలస్యం అయినా పరాజయం కాదు ... పట్టుదలే విజయం తీసుకురస్తుంది."



: చె. రాజగోపాలాచారి

# వారం టైం ఇస్తున్నా
# తర్వాత మీ ఇష్టం..

- ప్రభుత్వానికి మాజీమంత్రి సబిత హెచ్చరిక



2 లో

వారం రోజులు టైం ఇస్తున్నా.. తర్వాత మీ ఇష్టం అని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్ , ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆమె స్థానిక మహిళలతో ముచ్చటించారు. ఇందులో ఓ మహిళ.. చాలా రోజుల నుండి తమకు మంచి నీళ్లు రావట్లేదని చెప్పి కన్నీటి పర్యంతమైంది. మహిళను సముదాయించిన ఎమ్మెల్యే సబితా.. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## ఏపీకి కేంద్రం డబుల్ బొనాంజా..
## ఒకే రోజు 2 శుభవార్తలు..
## ఆ రూట్లో డబ్లింగ్‌కు గ్రీన్‌సిగ్నల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం నుంచి వరుస శుభవార్తలు అందుతున్నాయి. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి 4000 కోట్లకు పైగా కేంద్రం నిధులు విడుదల చేసిన సంగతి మరువకముందే.. బుధవారం ఏపీకి కేంద్రం రెండు శుభవార్తలు వినిపించింది.అమరావతి - హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.. తాజాగా మరో గుడ్ న్యూస్ వినిపించింది. తిరుపతి పాకాల కాట్పాడి మార్గంలో డబ్లింగ్ పనులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.



2 లో


## చైనాలో భారత వ్యతిరేక వ్యాఖ్యలు..
## యూనస్‌కు షాకిచ్చిన కేంద్రం



2 లో

షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన దగ్గరి నుంచి భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు ఒత్తిడికి గురవుతున్నాయి. ఇటీవల చైనా పర్యటనలో బంగ్లా తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చేసిన వ్యాఖ్యల వేళ కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఆ దేశానికి ఉన్న ట్రాన్స్ షిప్‌మెంట్ సౌకర్యాన్ని రద్దుచేసింది.

## వైద్యంపై నిర్లక్ష్యమా...?



3 లో

# మోదీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తాడు : మల్లికార్జున్ ఖర్గే

ప్రధాని నరేంద్ర మోదీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తాడని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక ఆర్థికవ్యవస్థ లో ఇప్పుడు గుత్తాధిపత్యం రాజ్యమేలుతోందని, ప్రభుత్వ ఆస్తులన్నింటిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారని ఆయన ఆరోపించారు.
గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం రాజ్యమేలుతోంది. ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయి. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. కానీ ప్రభుత్వ ఆస్తులను మాత్రం ఒక్కొక్కటిగా మిత్రులకు కట్టబెడుతున్నారు. ఇలాగే కొనసాగితే ఏదో ఒకరోజు ప్రధాని మోదీ, ఆయన ప్రభుత్వం ఈ దేశాన్ని అమ్మేస్తారు. నెహ్రూ నిర్మించిన ప్రభుత్వరంగ ఫ్యాక్టరీలు అన్నింటిని మోదీ అమ్ముతున్నారు' అని ఖర్గే విమర్శించారు.
'దేశం కోసం నువ్వేం చేశావు, మేమేం చేశాం..? భవిష్యత్ తరాలకు నువ్వు ఏం ఇవ్వదల్చుకున్నావు..?' అని అడిగితే మోదీ నోరు మెదపరని, కానీ కాంగ్రెస్ పార్టీని నిందించడానికి మాత్రం ముందుంటారని ఖర్గే మండిపడ్డారు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# వారం టైం ఇస్తున్నా తర్వాత మీ ఇష్టం.. ప్రభుత్వానికి మాజీమంత్రి సబిత హెచ్చరిక

వారం రోజులు టైం ఇస్తున్నా.. తర్వాత మీ ఇష్టం అని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్ , ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆమె స్థానిక మహిళలతో ముచ్చటించారు. ఇందులో ఓ మహిళ.. చాలా రోజుల నుండి తమకు మంచి నీళ్లు రావట్లేదని చెప్పి కన్నీటి పర్యంతమైంది. మహిళను సముదాయించిన ఎమ్మెల్యే సబితా.. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
ఈ సందర్భంగా ఆమె.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వాటర్ సమస్య లేకుండా చేశామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి వాటర్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హైదరాబాదులో వాటర్ ట్యాంకర్లు తప్ప మరేం కనబడడం లేదని తెలిపారు. ప్రజల పట్ల ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వారం రోజుల్లో ఎన్టీఆర్ నగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూములు అమ్మకంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల పై లేదని, హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న మంచినీటి సమస్యను వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు. గతంలో లేని నీటి సమస్య ఇప్పుడు ఎందుకు వస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇక వ్యవస్థలను నడపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సబితా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ నిధులు ఢిల్లీకి, నీళ్లు ఆంధ్రాకు..

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తెలంగాణలో నిధులు ఢిల్లీకి, నీళ్లు ఆంధ్రాకు అన్నట్టుందని, దోచుకుందాం.. దాచుకుందాం అనే పనిలో సీఎం, మంత్రులు బిజీగా ఉన్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికలప్పుడు కేసీఆర్ చేసిన హెచ్చరికలు ఒక్కొక్కటి నిజమవుతున్నాయని అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన లో కృష్ణా గోదావరి జలాల్లో మనకున్న వాటాను పూర్తిగా వినియోగించుకున్నామని, ఇపుడు తెలంగాణ నీళ్లను దొంగలించుకుపోతున్నారని చెప్పారు.

**సాగర్ పూర్తిగా చంద్రబాబు చేతిలోకి..**

కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్లపై పట్టింపు లేదని, చంద్రబాబు తన చేయాలనుకున్న నోటి దోపిడిని చేసేస్తున్నారని ఆరోపణలు చేశారు. నాగార్జున సాగర్ లో ములుగు సీఆర్పీఎఫ్ బెటాలియన్ పోయి విశాఖ సీఆర్పీఎఫ్ బెటాలియన్ వచ్చిందని, సాగర్ పూర్తిగా చంద్రబాబు చేతిలోకి వెళ్లిపోయిందని అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి, తెలంగాణ నీళ్లు ఆంధ్రకు అన్నట్టు పరిస్థితి తయారైందని, చంద్రబాబు అంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వణుకుతుందో అర్థం కావడం లేదని, వయా చంద్రబాబు ఈ ప్రభుత్వం మోడీకి దగ్గరైందని సంచలన వ్యాఖ్యలు చేశారు.

**ఉత్తమ్ సాగు నీళ్ల మంత్రి కాదు.. కన్నీళ్ల మంత్రి**

సీఆర్పీఎఫ్ కు సాగర్ ను అప్పజెప్పడం అంటే తెలంగాణ చేతి నుంచి ఆంధ్రా చేతికి ఆ ప్రాజెక్టును ఇవ్వడమేనని, సాగు నీటి మంత్రి ఉత్తమ్ కు సోయి లేదని, దోచుకుందాం దాచుకుందాం అనే పని లో సీఎం, మంత్రులు బిజీ గా ఉన్నారని విమర్శలు చేశారు. రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు పాలన సాగుతోందని, మళ్ళీ సమైక్య పాలన రోజులు వస్తున్నాయని, పరిస్థితులు ఇలానే ఉంటె హైదరాబాద్ కు తాగు నీళ్లు కూడా రావని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్ సాగు నీళ్ల మంత్రి కాదు కన్నీళ్ల మంత్రి అయ్యారని, ఉత్తమ్ నియోజవర్గంలోనే రైతులు సాగునీళ్ళు రాక కంటతడి పెడుతున్నారని తెలిపారు.

**రేవంత్ ప్రభుత్వం వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం..**

కేసీఆర్ మోడీ తో బాగాలేక రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారని రేవంత్ అన్నారని, ఇప్పుడు బడేభాయ్ తో బాగుండి చోటేభాయ్ ఏమి సాధించారు? ప్రశ్నించారు. సాగర్ ను ఆంధ్రా సీఆర్పీఎఫ్ అప్పగించడాన్ని ఆపాలని, సాగర్ పై 2023 కు ముందున్న స్థితిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అంతేగాక నిర్ణయం మార్చుకోకపోతే రైతులు ఎక్కడికక్కడ ఆందోళన బాట పడతారని హెచ్చరించారు. ఏఐ ని నమ్ముకోవడం కంటే ఎనుముల ఇంటలిజెన్స్ ను వాడుకుంటే రేవంత్ కు మంచిదని, ఏఐ వీడియోల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సీయూ వాస్తవాలను దాచే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

# మ్యాగ్జిమం టాక్సేషన్.. మినిమం రిలీఫ్'గా తయారైన కేంద్ర విధానం: కేటీఆర్



పెట్రో, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెంపుతో పౌరుల జీవితాలు అతలాకుతలం అవుతాయన్నారు. భూటాన్, శ్రీలంక, పాకిస్థాన్ కంటే భారత్‌లోనే పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. "అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రో ధరలు కేంద్రం తగ్గించదు. కేంద్రం విధిస్తోన్న పెట్రో సెస్ కారణంగా రాష్ట్రాలకు తీవ్ర ఆర్థిక అన్యాయం జరుగుతోంది. మినిమం గవర్నమెంట్.. మ్యాగ్జిమం గవర్నెన్స్ అన్న కేంద్రం నినాదం మారింది. మ్యాగ్జిమం టాక్సేషన్.. మినిమం రిలీఫ్‌గా కేంద్ర విధానం తయారైంది" అని విమర్శించారు.
"పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతోంది. సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతున్నాయి. అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోంది. దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని కేంద్రం నిలబెట్టుకోవాల్సిన సమయం వచ్చింది. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మానేసి.. అసలైన పని చేయాలి" అని అన్నారు.

# సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా : కేటీఆర్

జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు.
సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు.
ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# 'కేసీఆర్‌ది సాగు భాష..రేవంత్‌ది చావు భాష' - హరీష్ రావు

దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుణ్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయంతం చేయాలని సంగారెడ్డిలో బీఆర్ఎస్ కార్యకర్తలకు హరీష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డిలో బీఆర్ఎస్ సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రం మొత్తం ప్రస్తుతం కేసీఆర్ వైపు చూస్తోంది. రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైంది. ఎల్ఆర్ఎస్ పేరుతో వసూళ్లు చేస్తున్నారు. జీవో 58,59ను కాంగ్రెస్ ప్రభుత్వం బొంద పెట్టింది. రైతు రుణమాఫీ, 4వేల ఫించను సహా సంక్షేమ పథకాలన్నీ మూలన పడ్డాయి.
13 లక్షల పేదల పిల్లలకు కళ్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. రేవంత్ మాయ మాటలతో మోసం చేశారు. కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. రేవంత్ పడగొట్టారు. తెలంగాణ రాష్ట్రంలో జీఎస్టీ గ్రోత్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్,ఇతర ఆదాయాలు తగ్గిపోయాయి.కేసీఆర్ చెట్టు పెడితే రేవంత్ రెడ్డి చెట్లు నరికాడు. చివరికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 4వందల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని, అడవిలోని మూగజీవులను చంపిన శాపం రేవంత్‌దే.
కేసీఆర్‌ది సాగు భాష..రేవంత్ రెడ్డిది చావు భాష.ఢిల్లీలో ధర్నా,సమావేశం పెడితే రేవంత్ రెడ్డి పిలిస్తే రాహుల్ గాంధీ రాలేదు.రేవంత్ పాలన ఆగమాగం అయ్యింది.. మంత్రులే ఆయన మాట వినే పరిస్థితి లేదు.దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవున్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రియల్ ఎస్టేట్ వ్యాపారం మొత్తం కునారిల్లిపోయింది. అన్ని వర్గాలు దివాళా తీశారు.
మెట్రో రైలు, ఫార్మా ప్రాజెక్టులు ముందుకు సాగటం లేదు.కాంగ్రెస్ పాలనలో తాగునీరు, కరెంటు కష్టాలు మొదలయ్యాయి.ఏడాది తిరగకుండానే లక్షా50 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌ది. పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్ గా మారింది.. ధాన్యాగారంగా మారింది. ప్రజలు ప్రస్తుతం కేసీఆర్‌ను కోరుకుంటున్నారు. వరంగల్ జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి' అని పిలుపు నిచ్చారు.

# ఏపీకి కేంద్రం డబుల్ బొనాంజా.. ఒకే రోజు 2 శుభవార్తలు.. ఆ రూట్లో డబ్లింగ్‌కు గ్రీన్‌సిగ్నల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం నుంచి వరుస శుభవార్తలు అందుతున్నాయి. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి 4000 కోట్లకు పైగా కేంద్రం నిధులు విడుదల చేసిన సంగతి మరువకముందే.. బుధవారం ఏపీకి కేంద్రం రెండు శుభవార్తలు వినిపించింది.అమరావతి – హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.. తాజాగా మరో గుడ్ న్యూస్ వినిపించింది. తిరుపతి పాకాల కాట్పాడి మార్గంలో డబ్లింగ్ పనులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ రూట్లో 104 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

ఢిల్లీలో విలేకర్ల సమావేశం నిర్వహించిన రైల్వే మంత్రి.. ఏపీకి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కీలక వివరాలు వెల్లడించారు. ఈ క్రమంలోనే రూ.1,332 కోట్లతో తిరుపతి పాకాల కాట్పాడి డబ్లింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు తిరుపతి పాకాల కాట్పాడి మార్గంలో డబ్లింగ్ పనులతో ఈ ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని. దీంతో ఈ ప్రాంతాలు పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ మార్గంలోనే తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట వంటి దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు ఉన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి పాకాల కాట్పాడి డబ్లింగ్ పనులు పూర్తి అయితే ఈ ప్రాంతాలకు మరింత మంది సందర్శకులు వచ్చే వీలుందన్నారు.
మరోవైపు తిరుపతి పాకాల కాట్పాడి డబ్లింగ్ పనులలో ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతాయని కేంద్ర మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు కారణంగా.. 35 లక్షల పనిదినాలు కల్పించేందుకు వీలుందని.. అలాగే 400 గ్రామాల్లోని 14 లక్షల మందికి లబ్ది కలుగుతుందని రైల్వే మంత్రి వెల్లడించారు. ఏడాదికి 4 మిలియన్ టన్నుల సరకు రవాణా జరుగుతుందని వివరించారు. మరోవైపు తిరుపతి పాకాల కాట్పాడి డబ్లింగ్ పనులు పూర్తి అయితే.. ఈ రూట్లో రైళ్ల రాకపోకలు సాఫీగా జరిగి, ప్రయాణ సమయం తగ్గుతుంది. అలాగే రైల్వే సామర్థ్యం పెరుగుతుంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, పాకాల వంటి ప్రాంతాల్లో రవాణా, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని అధికారులు చెప్తున్నారు.

# చైనాలో భారత వ్యతిరేక వ్యాఖ్యలు.. యూనస్‌కు షాకిచ్చిన కేంద్రం

షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన దగ్గరి నుంచి భారత్–బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు ఒత్తిడికి గురవుతున్నాయి. ఇటీవల చైనా పర్యటనలో బంగ్లా తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చేసిన వ్యాఖ్యల వేళ కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఆ దేశానికి ఉన్న ట్రాన్స్ షిప్‌మెంట్ సౌకర్యాన్ని రద్దుచేసింది.
కొన్నిరోజుల క్రితం చైనా పర్యటనకు వెళ్లిన యూనస్ .. భారత్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు మననేతల ఆగ్రహానికి కారణమయ్యాయి. "భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలు పూర్తిగా భూపరివేష్టితమైవున్నందున బంగాళాఖాతానికి మేమే సంరక్షకులం. ఇదొక పెద్ద ప్రయోజనాలకు అవకాశం కల్పిస్తోంది. అందుకే మా దేశంలో పెట్టుబడులు పెట్టండి" అని యూనస్ చైనాను ఆహ్వానించిన సంగతి తెలిసిందే.
ఈ నేపథ్యంలో బంగ్లా ఎగుమతుల నిమిత్తం 2020లో ఇచ్చిన ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేస్తూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ ఉత్తర్వులు ఇచ్చింది. "జూన్ 29, 2020 తేదీన ఇచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించడమైనది. అయితే భారత్‌లోకి ఇప్పటికే ప్రవేశించిన కార్గో రవాణాకు అనుమతి ఉంది" అని పేర్కొంది. 2020 ఉత్తర్వుల ప్రకారం.. బంగ్లాదేశ్‌కు చెందిన ఎగుమతులు భారత్ మీదుగా (భూ, జల, వాయు మార్గాల్లో) నేపాల్, భూటాన్, మయన్మార్ వెళ్లడానికి అనుమతి ఉంది. ఇప్పుడు దీనిని రద్దు చేయడం వల్ల భారత్‌కు ప్రయోజనం చేకూరనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. టెక్స్‌టైల్, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాల ఎగుమతిదారులకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.
ఇక యూనస్ వ్యాఖ్యలకు జై శంకర్ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో భారత్‌కు పొడవైన తీర రేఖ ఉందని గుర్తుచేశారు. తర్వాత ప్రధాని మోదీ– యూనస్ భేటీ కూడా జరిగింది. అక్రమ వలసలు, మైనార్టీలపై దాడులు, హసీనా అప్పగింత అంశాలు వారిద్దరి మధ్య చర్చకు వచ్చాయి.

# సన్న బియ్యంతో సమస్యలన్నీ తీరేనా..?

**మొదటి పేజీ తరువాయి**

గత ప్రభుత్వం ఇవ్వలేని విధంగా తామే చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఎక్కడివి అనేది మాత్రం చెప్పుకునేందుకు సాహసించడం లేదు. ప్రజల్ని ఓవైపున ఎలా మభ్య పెట్టాలని ప్రయత్నంలో భాగమే అనే విధానాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రజలకు ఏదో మంచి చేయాలనే ఆలోచన ఉంటే ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో ప్రభుత్వం ఉండేదని సన్న బియ్యం అందించడం ద్వారానే మొత్తం పేదల బతుకుల్లో మార్పు తెచ్చామని బీరాలు పలికే ప్రభుత్వ ఆలోచనను ప్రజలు మాత్రం ఏ మాత్రం పట్టించుకున్నది లేదు. పలువురు సన్న బియ్యం లబ్ధిదారుల ఇళ్లలో ప్రజా ప్రతినిధులు ఓ పూట కొంత మొత్తంలో తిని బాగుందని చెప్పినంత మాత్రాన ప్రజలేం గుర్తించడం లేదని అనుకోవడం విచారకరం. ప్రజల కష్టాలు గుర్తించిన ప్రభుత్వం అయితే ప్రజలు ఏం కోరుకుంటున్నారో అది నెరవేర్చే వారిని వారిని మభ్య పెట్టేందుకు ఇలాంటి పథకాలను సృష్టించి ప్రచారాలు చేసుకుంటున్న అంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రజలకు ఏది అవసరమో గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# టైమ్, డేట్, ప్లేస్ చెప్పు'.. కడియం శ్రీహరి సవాల్‌ను స్వీకరించిన రాజయ్య

కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య ప్రకటించారు. బుధవారం రాజయ్య మీడియాతో మాట్లాడారు. టైమ్, డేట్, ప్లేస్ ఎక్కడో కడియం శ్రీహరే చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పిన సమయానికి అక్కడికి వస్తామని ప్రతి సవాల్ విసిరారు. కడియం శ్రీహరిపై తాము చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కడియం తాను రావడమే కాకుండా రెవెన్యూ, ఫారెస్ట్ సిబ్బందిని వెంట తీసుకురావాలని అన్నారు. ఫిక్స్ చేసిన ప్లేస్‌లో మీ కంటే ముందే ఉంటామని వెల్లడించారు. తాము చేసిన ఆరోపించిన నిరూపించిన జీవితకాలం పాటు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు గులాంగిరి చేయాలని కండిషన్ పెట్టారు.

కాగా, స్టేషన్? ఘన్?పూర్? నియోజకవర్గంలోని దేవునూర్ గుట్ట చుట్టూ ఉన్న గ్రామాల్లో తమ కుటుంబం ఒక్క గుంట భూమి కబ్జా చేసినట్లు నిరూపించినా.. తాను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఇండ్లలో గులాంగిరీ చేస్తానని, నిరూపించలేకపోతే ఆ ఇద్దరూ నాకు గులాంగిరి చేయాలని కడియం శ్రీహరి నిన్న సవాల్ చేశారు. చీము, నెత్తురు ఉంటే తన సవాల్‌ను స్వీకరించాలని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 30 ఏండ్ల తన రాజకీయ జీవితంలో భూకబ్జా చేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. కడియం వ్యాఖ్యలపై ఇవాళ మీడియా ముందుకు వచ్చిన రాజయ్య.. చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

# రేవంత్ పంపిన బిల్లుపై కేంద్రం చర్యలు తీసుకోవట్లేదు: రాహుల్ గాంధీ

దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు.
"చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం" అని రాహుల్ గాంధీ అన్నారు.
"ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం. దళితుడైన రాజస్థాన్ పీసీసీ నేతను ఆలయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛపై దాడి" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

# ఆల్రెడీ తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టింది.. రేవంత్ రెడ్డి అడుగుపెట్టనిచ్చేదేంటి?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ కీలక నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ ఆల్రెడీ అడుగు పెట్టింది.. ఇంకా రేవంత్ రెడ్డి అడుగుపెట్టనిచ్చేది ఏంటి? అని విమర్శించారు. రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో ఎంపీ సీటును బీజేపీ గెలిచింది. రేవంత్ రెడ్డి సిట్టింగ్ సీటు మల్కాజ్‌గిరిలో బీజేపీ గెలిచింది. పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఇన్చార్జిగా వ్యవహరించిన చేవెళ్లలోనూ బీజేపీనే గెలిచింది. రేవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ బీజేపీ గెలిచిందని రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డే చివరి సీఎం అని హాట్ కామెంట్స్ చేశారు. ఇదిలా ఉండగా.. అహ్మదాబాద్‌లోని నిర్వహించిన ఏఐసీసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోడీకి భయం.. మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్ సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని అన్నారు. దేశాన్ని విభజించడమే మోడీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోడీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రఘునందన్ రావు స్పందించి సీఎం రేవంత్‌కు కౌంటర్ ఇచ్చారు.

క్రాంతి KR TV
తెలంగాణ
epaper.krtvnews.com


# కార్పొరేటర్ శ్రవణ్ తో కలిసి ఎం. పి శ్రీ ఈటల రాజేందర్ గారిని కలిసిన ఆనందబాగ్, మల్కాజ్గిరి ప్రజలు



మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ తో కలిసి ఎం. పి శ్రీ ఈటల రాజేందర్ ను ఆనందబాగ్ ప్రతినిధులు, జోనల్ రైల్వే కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు శ్రీ నూర్ అహ్మద్ గారు కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆనందబాగ్ లో MMTS స్టేషన కోసం అడుగగా, ఆనంద్ బాగ్ లో రైల్వే స్టేషన్ సూత్రప్రాయంగా రైల్వే శాఖ అంగీకరించినట్లు ఈటల గారు తెలుపడం జరిగింది. అయితే అప్రోచ్ రోడ్డు కోసం కొంత భూమి సేకరించాల్సి రావొచ్చని, రైల్వే శాఖ దాని పైన కసరత్తు చేస్తోందని తెలిపారు. అదే విధంగా త్వరలోనే పార్లమెంట్ పరిధిలో అనేక ఆర్. యూ. బి / ఆర్. ఓ. బి పనులను చెప్పట్టనున్నట్లు తెలిపారు. కొమురవెల్లి దేవాలయానికి రైల్వే బాట వేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదన్నారు. అనేక రైల్వే ప్రాజెక్టులు శర వేగం తో సాగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ కోసంప్రత్యేకంగా చొరవ తీసుకున్న ఈటల గారికి, శ్రవణ్ కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ జరిగింది ZRUCC సభ్యులు నూర్ అహ్మద్, మురళీకృష, నాగేశ్వర్రావు, శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

## శర వేగంగా కొనసాగుతున్న పనులు

భద్రాద్రి కొత్తగూడెం ,ఏప్రిల్ 09 (క్రాంతిన్యూస్ ): భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. " అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధిచేయబడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది




**భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ గురించి సంక్షిప్త సమాచారం :**

భారతదేశం వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న



తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లలో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఒకటి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్, భారతీయ రైల్వేల ప్రారంభ రోజుల నాటి గొప్ప చరిత్రను కలిగి ఉంది. ప్రారంభంలో, ఈ స్టేషన్ సమీపంలోని గనుల నుండి నిజాం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి నిర్మించబడింది. కాలక్రమేణా, ఇది హైదరాబాద్, విజయవాడ, వరంగల్ మరియు ఇతర ప్రధాన నగరాలను కలుపుతూ కీలకమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందింది.

ఈ స్టేషన్ ప్రముఖంగా భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీ రామచంద్ర స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారంగా ఉంటూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులను మరియు పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఈ స్టేషన్ భద్రాచలం ఆలయ పట్టణానికి సమీపంలో ఉండటం వలన భక్తులు మరియు ప్రయాణికులకు ఇది ఎంతో అనువుగా ఉంది.

ఇటీవలి సంవత్సరాలలో, ఈ స్టేషన్ గణనీయంగా అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధిలో భాగంగా విద్యుదీకరణ మరియు భద్రాచలం రోడ్ – సత్తుపల్లి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఉన్నాయి. ఈ కొత్త రైల్వే లైన్ ను దక్షిణ మధ్య రైల్వే మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. తద్వారా బొగ్గు రవాణాను సులభతరం చేయడం మరియు ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రస్తుతం సుమారు రూ. 25.41 కోట్ల అంచనా వ్యయంతో వెయిటింగ్ రూములు, ఎస్కలేటర్, లిఫ్ట్ మరియు మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలతో సహా ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చేయబడుతూ ఒక ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా నిలువనుంది.

నాన్-సబర్బన్ గ్రేడ్-4 (ఎన్.ఎస్.జి-4)గా వర్గీకరించబడిన భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది.

డోర్నకల్-మణుగూరు సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 7.61 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 8020 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది.

భద్రాచలం రోడ్ స్టేషన్‌లో 3 జతల రైళ్లు బయలుదేరుతాయి/ముగిస్తాయి మరియు 2 రైళ్లు ఆగుతాయి.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులు :

స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి.

ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు.

ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 01 లిఫ్టు & 01 ఎస్కలేటర్ ఏర్పాటు.

ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు.

ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు.

ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం.

వెయిటింగ్ హాల్ అభివృద్ధి.

స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల.

స్టేషన్ ప్రాంతాలలో కళలు మరియు సంస్కృతి చిత్రీకరణ.

ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి.

ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి. అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి మరియు రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు.

# ఉచిత కంటి పరీక్షల శిబిరం

భద్రాద్రి కొత్తగూడెంలో,ఏప్రిల్ 09 (క్రాంతిన్యూస్ ):జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారి రెహమాన్ గారి సూచనలతో కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్ నందు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది మరియు వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కొరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగా కాపాడుకోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు. పోలీసు అధికారులు,సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు కంట పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్,డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారు.

ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్, టూ టౌన్ సీఐ రమేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం పై నిర్లక్ష్యమా...?



వైద్యో నారాయణ హరి అన్నారు పెద్దలు.. దేవుని తర్వాత ప్రాణాలు కాపాడే స్థానం వైద్యునికే అలాంటి వైద్యులు ఎందరికో ఆదర్శం. కొందరి నిర్వాకం వల్ల ఆ వృత్తికి చెడ్డ పేరు రాక మానడం లేదు. కేవలం వైద్యులే కాదు అందులో పని చేసేటువంటి వారు కూడా నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజల ప్రణాలకు రక్షణ..

ఎర్రగడ్డ ప్రభుత్వ చెస్ట్ అస్పత్రిలోనీ ఆక్సిజన్ ప్లాంటులో టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న. శాదిక్ నిర్వాకం విస్మయానికి గురిచేస్తుంది.

ఆక్సిజన్ ప్లాంట్ అంటేనే ప్రాణవాయువు అందించే ప్రాంతం. ఆ ప్రాంతంలోనే ఆ టెక్నీషియన్ ఇష్ట రాజ్యాంగ మద్యం సేవించడం అనేక మందిని విస్మయానికి గురిచేస్తుంది. అధికారికంగా డ్యూటీలో ఉన్న సమయంలోనే మద్యం మత్తులో తూలియాడుతూ కనిపించడం బాధాకరం.

ఎవరి ప్రాణాలు ఎక్కడ పోతే నాకేంటి అనే తీరులో వ్యవహరించిన తీరు విచారకరం. ఆక్సిజన్ ప్లాంట్లో వార్డు బాయ్ మత్తులో మునిగి ఉండగా చిత్రీకరించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైద్యవృత్తి అంటే కేవలం వృత్తి మాత్రమే కాదు ప్రజల ప్రాణాలు కాపాడేందుకు చేసేటువంటి ఓ గొప్ప కార్యం అనేటువంటి విషయాన్ని మర్చిపోయినటువంటి ఇలాంటి వారివల్ల వైద్య వృత్తి అంటేనే భయానిక పరిస్థితులు కల్పించేటువంటి విధంగా మారింది.

అత్యవసర పరిస్థితిలో ఆక్సిజన్ అవసరం పడ్డ పేషెంట్లకు ఆక్సిజన్ ను మళ్లించే అత్యాసవసర విభాగంలో ఇలాంటి పరిస్థితుల్లో సిబ్బంది పని చేయడం ప్రజల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొంటున్నాయి.

ఇప్పటికైనా అధికారులు చొరవ చేసుకొని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆక్సిజన్ ప్లాంట్ ఆపరేటర్ శాదిక్ పై చర్యలు తీసుకావాలని పలువురు కోరుతున్నారు.



# ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

## 55వ దినోత్సవ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు-మామిడిశెట్టి.కోటి

వెంకటాపూర్,ఏప్రిల్ 09 (క్రాంతిన్యూస్ ):తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు ,సంక్షేమశాఖ-మంత్రివర్యులు శ్రీమతి...అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ సూచనలమేరకు ములుగు నియోజకవర్గంలోని,ములుగు జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 55వ ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరై,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులుమామిడిశెట్టి.కోటి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ అంటేనే విద్యార్థులకు అండగా నిలుస్తుంది విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి ముందు వరుసలో ఉంటుంది పోరాటాలకు నిలువెత్తు ప్రతిరూపం అని పేర్కొన్నారు

వారితో పలువురు ఎన్ ఎస్ యు ఐ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.





# నిరుద్యోగ యువతఉద్యోగ జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి....!

**నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్న ఎమ్మెల్యే గండ్ర... మాజీ ఎంపిటిసి దెబ్బెట అనిల్..**



చిట్యాల ,ఏప్రిల్ 09(క్రాంతిన్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని చదువుకున్న యువతి యువకులకు ఉపాధి కల్పించడం కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఈ నెల 26వ తేదీ శనివారం నాడు వివిధ కంపెనీల ప్రతినిధులతో ఉద్యోగ జాబ్ మేళా నిర్వహించబోతున్నామని అట్టి జాబ్ మేళాకు పదవ తరగతి ఆపై విద్యా అర్హతలు ఉన్నవారు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగం పొందాలని మాజీ ఎంపీటీసీ దెబ్బేటఅనిల్ సూచించారు 15వ తేదీ లోపు ఆన్లైన్లో నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని అర్హతను బట్టి కంపెనీలలో ఉద్యోగం పొందే అవకాశం ఉంటుందని ఇంటర్వ్యూలు పుష్ప గ్రాండ్ మైసమ్మ దేవాలయం దగ్గర భూపాలపల్లి లో నిర్వహించబడతాయని నిరుద్యోగులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు

## జనగామ కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షులు నుచ్చు శ్రీనివాస్ దశ దిన కర్మకు హాజరైన బొంతల రాజేష్



రామగుండం ,ఏప్రిల్ 09(క్రాంతిన్యూస్ ): రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు స్థానిక తొమ్మిదో డివిజన్ జనగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నుచ్చు శ్రీనివాస్ తొమ్మిదవ రోజు కార్యక్రమానికి రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజా మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్ వచ్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అలాగే వారి కుటుంబానికి ఎల్లవేళలా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు వీరి పరిస్థితిని తెలియజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జనగామ శివ తాజా మాజీ కార్పొరేటర్ ముస్తఫా కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీ కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్ పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు దులికట్ల సతీష్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చేలకల శ్రీనివాస్ యాదవ్ ఎల్ల స్వామి గుండబోయిన శంకర్ సోన్నాయిల అశోక్ జనగామ బద్రి జనగామ రాజలింగు గుండెబోయిన శివ స్వామి వెంకీ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# పాస్‌పోర్టు కావాలా.. డోంట్ వర్రీ..

## ఊర్లోకే వచ్చేస్తోంది..

ఉద్యోగం కోసమైనా, ఉన్నత విద్యకైనా.., విహారం, వ్యాపారం ఇలా దేనికైనా.. విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు




అనేది తప్పనిసరి. దీంతో పాస్‌పోర్టు కోసం చాలా మంది ప్రయత్నిస్తుంటారు. పాస్‌పోర్టు సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఉంటారు. అయితే ఏపీలో ఇకపై ఇలాంటి ఇబ్బందులు తప్పనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే మొబైల్ పాస్‌పోర్టు సేవలు అందుబాటులోకి రానున్నాయి. పాస్‌పోర్టు కావాల్సిన వారు ఆఫీసుల చుట్టూ చక్కర్లు కొట్టాల్సిన పనిలేకుండా.. ఊర్లోకి వచ్చే ఈ మొబైల్ వ్యాన్ వద్దకు వెళ్తే సరిపోతుంది.

పాస్‌పోర్టు కావాల్సిన వ్యక్తులు ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్ సేవా మొబైల్ వ్యాన్ ఎప్పుడు, ఎక్కడకు వస్తుందనే వివరాలను అధికారులు ముందుగానే వెబ్‌సైట్‌లో పేర్కొంటారు. ఆ ప్రకారం పాస్‌పోర్ట్ కావాల్సిన వారు స్లాట్ బుక్ చేసుకోవాలి. వ్యాన్ ఊర్లోకి వచ్చినప్పుడు అక్కడకు వెళ్తే సరిపోతుంది. పాస్‌పోర్టు కోసం సర్టిఫికేట్ల పరిశీలన దగ్గర నుంచి బయోమెట్రిక్ వివరాల సేకరణ, ఫోటోల ప్రక్రియ పూర్తవుతుంది. వెరిఫికేషన్ తర్వాత పాస్‌పోర్టును పోస్ట్ ద్వారా నేరుగా ఇంటికే వస్తుంది.

విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ప్రారంభం సందర్భంగా ఈ పాస్‌పోర్టు సేవా మొబైల్ వ్యాన్లను పరిచయం చేశారు. త్వరలోనే రాష్ట్రమంతటా ఈ సేవలు అందుబాటులో తేనున్నారు. పాస్‌పోర్ట్ సేవా మొబైల్ వ్యాన్‌లో నలుగురు సిబ్బంది అందుబాటులో ఉంటారు. పాస్‌పోర్టు కోసం కార్యాలయానికి వెళ్లలేని వ్యక్తులు, మారుమూల ప్రాంతాల వాసులు ఈ వ్యాన్ ద్వారా ఊర్లోనే పాస్‌పోర్ట్ పొందే వీలుంది.

విజయవాడలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ నూతన కార్యాలయం

మరోవైపు విజయవాడలో పాస్‌పోర్టు ప్రాంతీయ కార్యాలయాన్ని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ మంగళవారం ప్రారంభించారు. విజయవాడ పాస్‌పోర్టు ఆఫీసులో కేసులను సత్వరమే పరిష్కరించేలా ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పాస్‌పోర్ట్ ప్రింటింగ్ కేంద్రం సైతం అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రోజుకు వెయ్యి స్లాట్లు ఇచ్చేలా విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయాన్ని ఆధునీకరించినట్లు కేంద్ర మంత్రి వివరించారు. మరోవైపు విజయవాడలో పాస్‌పోర్టు ఆఫీసును ప్రారంభించటంపై స్థానిక ఎంపీ కేశినేని చిన్ని ఆనందం వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఆఫీస్ తరహాలో పాస్ పోర్ట్ కార్యాలయం ఉందని.. విశాఖపట్నంతో పాటు విజయవాడలోనూ రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయం అందుబాటులోకి వచ్చిందన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులు.. ప్రత్యేకంగా సమావేశమైన సిట్

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు కొనసాగుతోంది. దీనిపై ప్రత్యేకంగా సమావేశమైన సిట్ బృందం.. రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన కేసుల వివరాలను సమీక్షించింది. నగరంలోని పంజాగుట్ట, మియాపూర్ సహా రాష్ట్రంలో నమోదైన కేసులు, వాటి దర్యాప్తు స్థితిపై సమీక్ష చేసింది. కేసుల దర్యాప్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చట్ట ప్రకారం సరైన ప్రణాళికలతో ముందుకెళ్తోంది. కేసుల విచారణ ప్రక్రియను సులభతరం చేసేందుకు త్వరలో నిర్దిష్ట నియమ నిబంధనలను (ఎస్‌వోపీ) రూపొందించనుంది. అనంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో వర్క్‌షాప్ నిర్వహించి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. దీంతో పాటు సిట్ పరిధిలో దర్యాప్తునకు సహకరించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. బెట్టింగ్ యాప్‌ల కేసుల ఛేదనకు, న్యాయపరమైన సలహాలకు ఈ కేంద్రం ఉపయోగపడనుంది.



# అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులను శాశ్వతంగ తొలగించాలి

**ఎన్ బి ఎం ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్**




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ,ఏప్రిల్ 09(క్రాంతిన్యూస్ ): రాష్ట్రంలో అధికారులు అవినీతికి పాల్పడుతున్న ఘటనలపై నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఒక్కరోజే ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన నేపథ్యంలోఆయనస్పందించారు.ఇలాంటి లంచగాళ్లను కేవలం సస్పెండ్ చేయడం సరిపోదు. వీరిని పర్మనెంట్‌గా సర్వీస్ నుంచి రిమూవ్ చేసి, కఠినమైన శిక్షలు విధించాలి, అని రవి రాజ్ రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లంచం కేసులు వరుసగా వెలుగు

ఏసీబీకి చిక్కిన ముగ్గురు ఉద్యోగులు



పట్టుబడిన అబ్దుల్ రహమాన్ | పట్టుబడ్డ ఎస్సై అంతిరెడ్డి | పట్టుబడిన సీసీ సురేశ్

చూస్తున్నాయి జమ్మికుంట కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో పసర కొండ సురేశ్ అనే కమ్యూనిటీ కో ఆర్డినేటర్ ( సిసి ) గ్రామైక్య సంఘం అసిస్టెంట్‌కు జీతం ఇవ్వాలంటే రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. రూ.10 వేలు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు అతన్ని రెడ్ హ్యాండెడ్‌గాపట్టుకున్నారు.చింతలపాలెం: సూర్యాపేట జిల్లా చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి రూ.15 వేలు డిమాండ్ చేయగా, రూ.10 వేలకు అంగీకరించాడు. ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా ఏసీబీ దాడి చేసి పట్టుకుంది. అలాగే, ఎస్సై ఇంట్లో సోదాలు కొనసాగుతున్నట్టుఏసీబీఅధికారులు తెలిపారు.మెహిదీపట్నం టీజీ ఎస్పీడీసీఎల్‌లో ఆర్టిజన్ ఉద్యోగిగా పనిచేస్తున్న అబ్దుల్ రహమాన్ ఒక వినియోగదారుడి మీటర్ ట్యాంపరింగ్ కేసును మేనేజ్ చేయాలంటే రూ.20 వేలు లంచం తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో ఏసీబీ అతడిని కూడా పట్టుకుంది.రాష్ట్ర వ్యాప్తంగా లంచం కేసులు పెరుగుతుండటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి ఈ ఘటనలు గుణపాఠంగా మారాలని, ఇలాంటి అవినీతి అధికారులను ఉపేక్షించకూడదని రవి రాజ్ రాథోడ్ హితవు పలికారు.

# క్యుములోనింబస్’ ప్రభావం.. తెలంగాణలో రెండు రోజులు వర్షాలు

హైదరాబాద్ ,ఏప్రిల్ 09(క్రాంతిన్యూస్ ): క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఇవాళ, రేపు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో ఉరుములు,



మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే సూచనలున్నాయని పేర్కొంది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయని వెల్లడించింది.సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటనలో పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది. ఏప్రిల్ 10న రాష్ట్రంలోని సిద్దిపేట, హనుమకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# ట్రంప్ సలహాదారుడు ఓ మూర్ఖుడు . చైనాపై 104 శాతం సుంకాలు విధించిన అమెరికా

అమెరికా , చైనా మధ్య వాణిజ్య యుద్ధం రోజు రోజుకీ తీవ్రమవుతూనే ఉంది. అగ్రరాజ్యం అధ్యక్షుడు ట్రంప్ చేసిన హెచ్చరికలను చైనా పట్టించుకోకపోవడంతో, తాజాగా చైనాపై మరోసారి భారీ స్థాయిలో సుంకాలు విధించారు. దీంతో చైనాపై విధించిన సుంకాలు 104 శాతానికి చేరుకున్నాయి. ఈ సుంకాలు ఏప్రిల్ 9 నుంచి అమలులోకి రానున్నాయి అని అధ్యక్ష భవనం వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు.



ఇటీవల చైనాపై అమెరికా ప్రతీకార సుంకాలు విధించిన తర్వాత, అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై చైనా 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. చైనా ఎదురు సుంకాలు విధించడంలో ఆగ్రహించిన ట్రంప్ ఏప్రిల్ 8లోగా చైనా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. లేకపోతే, అదనంగా మరో 50 శాతం సుంకం విధిస్తానని చెప్పారు. చైనా ఈ గడువులోగా స్పందించకపోవడంతో, ట్రంప్ ప్రకటనకు అనుగుణంగా.. ప్రభుత్వ యంత్రాంగం ఆయన నిర్ణయాన్ని అమలు చేసింది. చైనా ఉత్పత్తులపై తాజాగా మరో 50 శాతం సుంకాలు పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించింది.

అమెరికా సుంకాలు అమాంతం పెంచేయడంతో చైనా తీవ్రంగా మండిపడింది. అమెరికా బ్లాక్ మెయిల్ చేస్తోందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ చెప్పింది. మరోవైపు అమెరికా విధిస్తున్న సుంకాలు విధించడాన్ని చైనా ప్రీమియర్ (ప్రధాన మంత్రి) లీ కియాంగ్ ఆందోళన వ్యక్తం చేశారు. "సుంకాల పేరుతో అమెరికా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోంది. దీని పై మేం చివరివరకు పోరాడతాం. ఎలాంటి అనిశ్చితులనైనా తట్టుకునేలా మా ఆర్థిక విధానాలను రూపొందించుకున్నాం. ట్రంప్ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు అమెరికా ఏకపక్షవాదం, రక్షణవాదం, ఆర్థికపరంగా బలవంతపు చర్యలుగా మారుతున్నాయి. దీనిపై మేము తప్పకుండా ప్రతిస్పందిస్తాం. అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను కాపాడేందుకు పోరాడతాం" అని లీ కియాంగ్ అన్నారు.

ట్రంప్ సలహాదారుడు ఓ మూరు?డు.. సుంకాలను వ్యతిరేకించిన ఎలాన్ మస్క్

ఇక అమెరికాలో ప్రెసిడెంట్ సన్నిహితుడు, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఆయన సుంకాల విధానాన్ని వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. అమెరికా సలహాదారుడు పీటర్ నవారోపై ఆయన తాజాగా విమర్శలు చేశారు. ట్రంప్ సలహాదారుడు మూరు?డని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. "నవారో మూరు?డు" అంటూ ఎలాన్ మస్క్ మండిపడ్డారు. వైట్‌హౌస్ సీనియర్ అడ్వైజర్ పీటర్ నవారో.. ఇటీవల మస్క్ కార్ల కంపెనీ టెస్లా బిజినెస్ పై విమర్శలు చేశారు. "టెస్లా కేవలం అసెంబ్లింగ్ కంపెనీ అని, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్, టైర్లు వంటి విడిభాగాలను చైనా, జపాన్ నుంచి తీసుకుని వచ్చి అమెరికాలో కేవలం అసెంబ్లింగ్ చేస్తున్నారు." అని పీటర్ నవరో వ్యాఖ్యానించారు. ఆయనకు చౌకగా లభించే విదేశీ విడిభాగాలు కావాలని నవారో ఆరోపించారు.

ఈ వ్యాఖ్యలపై ఎలాన్ మస్క్ తీవ్రంగా స్పందించారు. "టెస్లా అమెరికాలో తయారయ్యే కారు కంపెనీలలో అగ్రగామిగా ఉంది" అని చెప్పిన మస్క్ ట్రంప్ సలహాదారులపై విమర్శలు కురిపించారు. ట్రంప్ టారిఫ్ విధానంపై మస్క్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, చైనాపై సుంకాలను వెనక్కి తగ్గాలని సూచించారు. అయితే ఈ అంశంపై ట్రంప్ తో మస్క్ జరిపిన చర్చలు విఫలమయ్యాయని మీడియా కథనాలు ప్రచురించింది.

# దేశంలో సంచలన ఘటన... కేంద్ర మంత్రి మనవరాలు దారుణ హత్య



దేశంలో సంచలన ఘటన చోటుచేసుకుంది. బిహార్ రాష్ట్రంలోని గయా జిల్లాలో కేంద్ర మంత్రి జితిన్ రామ్ మాంఝీ మనవరాలు సుష్మా దేవి దారుణ హత్యకు గురైంది. టెటువా గ్రామం అటారీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆమెను స్వయంగా తన భర్త రమేష్ సింగ్ కాల్చి చంపేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అసలు రమేష్ సింగ్ తన భార్యను చంపడానికి కారణం ఏంటి..? అని పోలీసులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం రమేష్ సింగ్ పరారీలో ఉన్నాడు. దీనిపై మరింత సమచారం తెలియాల్సి ఉంది.

భార్యాభర్తల మధ్య చోటుచేసుకున్న గొడవలే ఈ దారుణ హత్యకు కారణం కావొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. 14 ఏళ్ల క్రితం కేంద్ర మంత్రి మాంఝీ మనుమరాలు సుష్మా దేవి ప్రేమించి రమేష్ సింగ్ ను అనే వ్యక్తిని కులాంతర వివాహం చేసుకుంది. అప్పటినుంచి వీరు బిహార్‌లోని గయా జిల్లా టెటువా గ్రామంలోనే ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే, గడిచిన కొన్ని రోజులుగా వీరి దాంపత్య జీవితంలో గొడవలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

రోజురోజుకీ ఆ గొడవలు మరింత ముదరడంతో ఈ రోజు తీవ్ర ఆగ్రహానికి గురైన రమేష తన ఇంట్లో దాచుకున్న గన్ తో తన భార్య సుష్మా దేవిని కాల్చి దారుణంగా చంపేశాడు. వెంటనే స్థానికులు పోలీసులు సమాచారం అందజేశారు. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న రమేష్ సింగ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ఆస్పత్రికి తరలించారు. సుష్మా దేవిని ఆమె భర్తే కాల్చి చంపాడని, ఈ కేసులో ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. ఫోరెన్సిక్ టీమ్?, టెక్నికల్ సెల్ సహాయంతో ప్రూఫ్స్ సేకరిస్తున్నామని, నిందితుడిని వీలైనంత త్వరలోనే పట్టుకుంటామని గయా జిల్లా పోలీస్ అధికారి ఆనంద్ కుమార్ చెప్పారు. సుష్మా దేవి మృతిపై ఆమె సోదరి పూనమ్ కుమారి విచారం వ్యక్తం చేశారు.

నిందితుడు రమేష్ ను కఠినంగా శిక్షించాలని సుష్మా దేవి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. రమేశ్ సడెన్ గా ఇంట్లోకి వచ్చి అందరూ చూస్తుండ గానే సుష్మా దేవిని బలవంతంగా గదిలోకి తీసుకెళ్లాడని, ఆ తర్వాత ఆమెను కాల్చిచంపి పరారైనట్టు తెలిపారు. నిందితుడికి పోలీసులు కఠిన శిక్ష విధించాలని వారు కోరారు. అయితే, ఆమెపై అనుమానంతో గత కొన్నాళ్లుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నట్టు సమాచారం. ఈ దారుణ హత్యకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# కొత్త అధ్యాయం మొదలైంది.. బ్రాహ్మణి ఇంట్రెస్టింగ్ ట్వీట్

ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. తమ జీవితంలో కొత్త అధ్యాయం మొదలైందంటూ నారా బ్రాహ్మణి ఎక్స్ వేదికగా ఫోటోలు పంచుకున్నారు. తన హృదయాల్లో ఇది శాశ్వతంగా నిలిచిపోయే రోజుగా బ్రాహ్మణి అభివర్ణించారు. అసలు విషయానికి వస్తే ఏపీ రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇళ్లు నిర్మించబోతున్నారు. ఈ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నారా బ్రాహ్మణి ఈ ట్వీట్ చేశారు.



" మా హృదయాల్లో ఇది శాశ్వతంగా నిలిచిపోయే రోజు. అచంచలమైన ప్రేమతో నిర్మిస్తున్న రాజధాని అమరావతిలో మా ఇంటికి భూమి పూజ చేస్తున్న సందర్భంగా.. మా ప్రియమైన చంద్రబాబు గారి పక్కన నా అత్తగారు శ్రీమతి నారా భువనేశ్వరి గారు, నా భర్త నారా లోకేష్, మా కుమారుడు దేవాంశ్‌తో కలిసి ఒక కుటుంబంగా అక్కడ ఉండటం చాలా భావోద్వేగపూరిత క్షణం. పవిత్రమైన ఆంధ్రప్రదేశ్ నేల మీద ఓ కొత్త అధ్యాయం మొదలైంది.."అంటూ నారా బ్రాహ్మణి ట్వీట్ చేశారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. అమరావతిలో తన ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెలగపూడి సచివాలయం వెనుక ప్రాంతంలో.. ఈ9 రహదారి పక్కనే చంద్రబాబు నాయుడు కొత్త ఇంటిని నిర్మించనున్నారు. ఈ ఇంటి నిర్మాణం కోసం గతేడాది డిసెంబరులో చంద్రబాబు నాయుడు ఫ్లాట్ కొనుగోలు చేశారు.వెలగపూడి రెవెన్యూ పరిధిలో ఓ రైతు నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు. ఇటీవలే రిజిస్ట్రేషన్ కూడా పూర్తైంది. ఇక చంద్రబాబు ఇంటిని 1,455 చదరపు గజాల విస్తీర్ణంలో జి ప్లస్ 1లో నిర్మించనున్నారు. ఇంటి పనులను ఏడాదిలోపు పూర్తిచేసి.. గృహప్రవేశం చేయాలనేది ఆలోచన. ఇక నిర్మాణ పనులను ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించారు. సచివాలయం, తాత్కాలిక హైకోర్టు మధ్యలో ఈ స్థలం ఉండగా.. నలుదిక్కులా రోడ్లు ఉండటం విశేషం.

# పోలీస్ స్టేషన్‌లో చెప్పుతో కొట్టా.. కానీ, అనంతలక్ష్మి క్లారిటీ



పోలీస్ స్టేషన్‌లో ఓ వ్యక్తిని చెప్పుతో కొట్టిన వ్యవహారం పై విశాఖపట్నం తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు అనంతలక్ష్మి క్లారిటీ ఇచ్చారు. మార్చి రెండో తేదీన ఈ ఘటన జరిగితే.. 35 రోజుల తర్వాత సీసీటీవీ ఫుటేజీ విడుదల చేశారని తెలిపారు. పోలీసులు తన పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొత్తూరు నరేంద్రకు తాను 25 లక్షలు ఇచ్చానని.. అయితే తనను నరేంద్ర మోసం చేశారన్నారు. తనతో పాటు మరికొందరిని కూడా నరేంద్ర మోసం చేసినట్లు చెప్పారు. డబ్బులు తీసుకుని మోసం చేసిన నరేంద్ర పోలీస్ స్టేషన్‌లో కనిపించేసరికి ఆవేశంలో కొట్టినట్లు అనంతలక్ష్మి తెలిపారు. ఈ ఘటన తన వ్యక్తిగత అంశమని.. పార్టీకి దీనితో సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు.కొత్తూరు నరేంద్ర వలన మోసపోయిన మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. పోలీసులు అతన్ని తీసుకొచ్చారని తెలిసి స్టేషన్ వద్దకు వెళ్లినట్లు అనంతలక్ష్మి తెలిపారు. ఆ రోజు అతన్ని చూడగానే సహనం కోల్పోయి కొట్టానని, తప్పేనని అంగీకరించారు. అయితే తాను కొట్టిన సీసీ ఫుటేజీ విడుదల చేసిన వారు.. సీఐను ట్రాన్స్‌ఫర్ చేయిస్తానంటూ బెదిరించాననే దానిపై ఎందుకు వివరాలను బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. సీఐను ట్రాన్స్‌ఫర్ చేయిస్తానంటూ బెదిరించాననడం పూర్తిగా అబద్ధమని అనంతలక్ష్మి మీడియా సమావేశంలో తెలిపారు.

మరోవైపు పోలీస్ స్టేషన్‌లోనే ఓ వ్యక్తిని చెప్పుతో కొట్టారంటూ విశాఖపట్నం తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఉన్న సర్వసిద్ధి అనంతలక్ష్మిపై గాజువాక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ వ్యవహారం ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే పోలీసులను కూడా అనంతలక్ష్మి బెదిరించారంటూ వార్తలు రాగా.. ఆమె క్లారిటీ ఇచ్చారు. కొట్టిన మాట వాస్తవమేనని కానీ.. పోలీసులను బెదిరించాననడంలో నిజం లేదని క్లారిటీ ఇచ్చారు. తనపై ఆరోపణలు చేస్తున్న వారు.. ఇందుకు ఆధారాలు ఉంటే బయటపెట్టాలని ఛాలెంజ్ చేశారు. తాను బెదిరించినట్లుగా ఫోన్ కాల్, లేదా సీసీ ఫుటేజీ వంటి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అంటూ నిలదీశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని మండిపడ్డారు.

# మహిళా సంఘాలకు కేంద్రం 15 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి : ఎమ్మెల్సీ కవిత

మహిళలకు స్వావలంభన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, మహిళా సంఘాలకు రూ. 15 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కేంద్ర ప్రభుత్వం అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు రూ. 16.5 లక్షల మేర రుణమాఫీ చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మహిళలకు ఇవ్వడానికి మాత్రం మనసు రావడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెబుతూ మహిళలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు.

బుధవారం నాడు తెలంగాణ మహిళా సాధికారత సమాఖ్య సంఘం సభ్యులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ%ఔ% కేసీఆర్ హయాంలో ఎప్పుడూ తాము అబద్ధం చెప్పలేదని, మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామనే చెప్పామని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ. 20 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్నట్లు అబద్దాలు చెబుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రూ. 5 లక్షల మేర వడ్డీ లేని రుణాలు ఇస్తున్నదని, కానీ అబద్దాలు చెప్పి మహిళలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు.



రాష్ట్రాలు ఏ చిన్న పని చేసినా కేంద్ర ప్రభుత్వం తమ భాగస్వామ్యం కూడా ఉందని చెప్పుకుంటుందని, ప్రతీ చిన్న పనికి నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం మహిళలకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని నిందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రూ.15 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకులకు రుణాలు ఎగవేసి లూటీ చేసే పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు రూ. 16.5 లక్షల మేర రుణాలను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని, కానీ మహిళలకు మాత్రం రుణాలు ఇవ్వడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మనసు రాకపోవడం శోచనీయమని అన్నారు. నిజంగా మహిళల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటించాలని సూచించారు.

మహిళల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాసు ధరను రూ. 50 పెంచి గుదిబండను మోపిందని మండిపడ్డారు. అంతర్జాతీయంగా ధరలు తగ్గుతుంటే ఇక్కడ పెంచడమేంటని నిలదీశారు. ఎందుకు పెంచుతున్నారని ప్రశ్నిస్తే ప్రధాని మోదీ ఇంత గొప్పోడు అంత గొప్పోడు అని బీజేపీ నాయకులు అంటున్నారని, ఇలా ఇష్టమున్నట్లు ధరలు పెంచితే మోదీ ఎంత గొప్ప వ్యక్తి మాకేంటి అని అన్నారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్ , జాగృతి నాయకులు మర్రిపల్లి మాధవి మరియు పెద్దయెత్తున మహిళలు పాల్గొన్నారు

# ఈ ఒక్క జ్యూస్ తో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!

హెల్త్ న్యూస్,ఏప్రిల్ 09 (క్రాంతిన్యూస్ ):ప్రతి రోజూ చాలా మంది మలబద్దకం, అజీర్తి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారికి సొరకాయ రసం చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే అధిక ఫైబర్ జీర్ణవ్యవస్థను శక్తివంతం చేస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఈ రసాన్ని తాగితే.. కడుపు తేలికపడి, బద్దకమైన భావం తగ్గుతుంది.



సొరకాయలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. దీనివల్ల శరీరంలో అదనపు కొవ్వు పేరుకుపోవడానికి అవకాశమే ఉండదు. ఇది సహజంగా బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి సహాయకారి. ఇందులో పుష్కలంగా ఉండే నీరు శరీరానికి తగినంత తేమను అందిస్తుంది.

ఈ రసంలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అంటే రక్తంలో చక్కెర స్థాయిని ఏకాగ్రతగా నియంత్రించగలదు. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు ఇది నిశ్చింతగా తీసుకోవచ్చు. ఇందులో చక్కెర చాలా తక్కువగా, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది.

సొరకాయలో సోడియం పరిమితముగా ఉండటం వల్ల ఇది హై బీపీ ఉన్నవారికి మంచి ఎంపిక. ఇది రక్తనాళాలపై ఒత్తిడిని తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీని వల్ల గుండెపోటు వంటి సమస్యల నుంచి కొంత వరకు రక్షణ లభిస్తుంది.

కడుపు ఆమ్లతత్వం ఎక్కువగా ఉన్నవారికి ఇది సహజ చికిత్సలా పనిచేస్తుంది. ఈ రసం తాగితే గుండెల్లో మంట, అల్సర్ వంటి సమస్యలు సద్దుమణుగుతాయి. ఇది శరీరాన్ని చల్లబరిచి సౌకర్యంగా ఉంచుతుంది.

ఈ రసం మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. మూత్రవిసర్జన సమయంలో ఏర్పడే మంట, ఇరిటేషన్ వంటి సమస్యలను తగ్గించడంలో ఇది మంచి ఫలితాలు ఇస్తుంది. దీని ద్వారా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు నివారించవచ్చు.

సొరకాయ రసంలో ఉండే కోలిన్ అనే పదార్థం మెదడు పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక ప్రశాంతత కల్పించడంలో సహాయపడుతుంది. చదువుకునే విద్యార్థులు, మానసికంగా ఒత్తిడిలో ఉన్నవారు దీన్ని తీసుకుంటే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

సొరకాయ ఔషధ గుణం కలిగిన కూరగాయ. దీనిని రసం రూపంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. శరీరాన్ని శుభ్రంగా ఉంచాలంటే ప్రతి రోజూ ఒక గ్లాస్ సొరకాయ రసం తాగడం అలవాటు చేసుకోండి.

# భారత్‌లో డేంజరెస్‌గా డయాబెటిస్..!

## ఐడీఎఫ్ నివేదికలో సంచలన విషయాలు..!




హెల్త్ న్యూస్, ఏప్రిల్ 09 (క్రాంతిన్యూస్ ):ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆరోగ్య సమస్యల్లో డయాబెటిస్ ఒకటి. మధుమేహం బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ వస్తున్నది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ దీని బారినపడుతున్నారు. మారుతూ వస్తున్న జీవనశైలి కారణంగా దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు. దీన్ని నియంత్రించకపోతే భవిష్యత్‌లో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాబోయే సంవత్సరాల్లో భారత్‌లో ఆందోళనకరంగా డయాబెటిస్ రోగులు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇండియన్ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్ ) ఇటీవల నివేదికలో భయంకరమైన విషయాలు వెలుగు చూశాయి. ప్రస్తుతం భారత్‌లో 89.8 మిలియన్ల (8.94కోట్లు) మంది డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. ఇది 2050 నాటికి భారత్‌లో డయాబెటిస్ కేసులు 73శాతం పెరిగి 156 మిలియన్లు (15.6కోట్లు) చేరుకుంటుందని నివేదిక బయటపెట్టింది.

ఇదిలా ఉండగా.. ప్రపంచవ్యాప్తంగా 20-79 సంవత్సరాల మధ్య వయసు గల 589 మంది మిలియన్ల మంది మధుమేహంతో జీవిస్తున్నారని అంచనా. ప్రపంచ జనాభాలో 11.1శాతం మంది దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నారు. 2050 నాటికి ఈ సంఖ్య 853 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. మధుమేహంతో జీవిస్తున్న నలుగురిలో ఒకరు (158 మిలియన్లు) 65 సంవత్సరాలు వ్యక్తులే. 20-79 సంవత్సరాల వయసు గల 365 మిలియన్ల మంది గ్లూకోజ్ టాలరెన్స్‌తో జీవిస్తున్నారని అంచనా. 2024లో మధుమేహంతో బాధపడుతున్న వారంతా చికిత్స కోసం ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. ఇది ప్రపంచ ఆరోగ్య వ్యయంలో 12శాతంగా ఉన్నది. ఇదే సంవత్సరంలో డయాబెటిస్ కారణంగా 3.4 మిలియన్ల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అన్ని కారణాలతో ప్రపంచ మరణాల రేటుతో పోలిస్తే 9.3శాతంగా ఉన్నది. అప్పుడే పుట్టిన ప్రతి ఐదుగురిలో ఒకరు (23 మిలియన్లు) ఏదో ఒక రకమైన హైపర్‌గ్లైసీమియాతో బాధపడుతున్నట్లు అంచనా.

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 9.15 మిలియన్ల మంది వ్యక్తులు టైప్-1 డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. ఇందులో 22.3శాతం అంటే 2.04 మిలియన్ల మంది తక్కువ ఆదాయం, మధ్య ఆదాయ దేశాల్లో నివస్తున్నారు. ఈ మొత్తం 9.15 మిలియన్ జనాభాలో 1.81 మిలియన్లు (19.8శాతం) 20 సంవత్సరాల కంటే తక్కువ వయసున్నవారు ఉన్నారు. 6.28 మిలియన్లు (68.6శాతం 20-59 సంవత్సరాల మధ్య వయసుగల వారు, 1.06 మిలియన్లు 60 లేదా అంతకంటే ఎక్కువ వయసు గల వ్యక్తులు ఉన్నారు. జీవనశైలిలో మార్పులు, సరిగా ఆహారం తీసుకోకపోవడం, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం తదితర కారణాలతో డయాబెటిస్ ముప్పు పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇది కేవలం వృద్ధుల సమస్య కాదని.. పిల్లల నుంచి ప్రతీ ఒక్కరూ డయాబెటిస్‌కు బాధితులుగా మారుతున్నట్లుగా నివేదిక పేర్కొంది.

# గ్యాస్, మలబద్ధకంతో బాధపడుతున్నారా

హెల్త్ న్యూస్,ఏప్రిల్ 09 (క్రాంతిన్యూస్ ):అదృష్టవంతుడు ఎవరని అడిగితే తిన్న ఆహారాన్ని సరిగా అరిగించుకోగలిగిన వాడు.. పడుకోగానే కంటి నిండా నిద్రపట్టేవాడు అని అంటారు. నిజమే, నేటి కాలంలో అనేక కారణాలతో చాలా మందికి తిన్నది సరిగా అరగడం లేదు. నిద్ర కూడా దూరమైంది. వీటన్నింటికి కారణాలు అనేకమైనప్పటికీ మన గట్ హెల్త్ బాగుంటే దాదాపు మనలో 80శాతానికి పైగా సమస్యలు దూరమవుతాయి. మరి అలా గట్ హెల్త్ బాగుండి తిన్న ఆహారం చక్కగా జీర్ణమై మలబద్ధకం తగ్గేందుకు ఎలాంటి ఫుడ్స్ తీసుకుంటే మంచిదో తెలుసుకోండి.



### లో ఫ్రక్టోజ్ పండ్లు

గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడేవారు షుగర్ తక్కువగా ఉండే పండ్లని రెగ్యులర్‌గా తీసుకోండి. ఆపిల్స్, బేరి, మామిడి పండ్లలో ఫ్రక్టోజ్ అంటే షుగర్ ఎక్కువగా ఉంటుంది. వీటి బదులు ద్రాక్ష, బెర్రీస్, సిట్రస్ పండ్లు తీసుకోండి. ఇందులో తక్కువ ఫ్రక్టోజ్ ఉంటుంది. వీటిని తినడం వల్ల మీకు గ్యాస్ అసిడిటీ సమస్యలు తగ్గుతాయి. అరటిపండ్లలో కూడా లో ఫ్రక్టోజ్ హై ఫైబర్ ఉంటుంది. వీటిని తినడం వల్ల ప్రేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగులని ప్రేరేపించే ఇనులిన్ అనే పదార్థం కలిగి ఉంటుంది.

### లీన్ ప్రోటీన్

ప్రేగు సమస్యలు ఉన్నవారు లీన్ ప్రోటీన్స్‌ని మాత్రమే తీసుకోవాలి. ఫ్రైడ్ ఫుడ్స్‌తో పాటు ఫ్యాట్ ఎక్కువగా ఉండే ఫుడ్స్‌కి దూరంగా ఉండాలి. హై ఫ్యాట్ ఫుడ్స్ పెద్దప్రేగు సంకోచాలను ప్రేరేపిస్తాయి. రెడ్‌మీట్‌లో హై ఫ్యాట్ పదార్థం ఆరోగ్యకరమైన ఎంపికలను ఎంచుకోవడానికి ఓ కారణం. ఎర్ర మాంసం కూడా పెద్ద ప్రేగు బ్యాక్టీరియాని ప్రోత్సహిస్తుందని, ఇది ధమనులు మూసుకుపోయే ప్రమాదాన్ని పెంచే రసాయనాలను ఉత్పత్తి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### ఆకుకూరల స్మూతీ

పాలకూర, కాలే వంటి ఆకుకూరల్లో ఫైబర్ వంటి అద్భుతమైన పోషకాలు ఫోలేట్, విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ ఎ వంటివి ఉంటాయి. ఆకుకూరల్లోని ఓ రకమైన చక్కెర ఉంటుంది. ఇది హెల్దీ గట్ బ్యాక్టీరియాని పెంచుతుంది. ఫైబర్, ఆకుకూరలు ఎక్కువగా తినడం వల్ల మీరు గట్ మైక్రోబయోమ్‌ని అభివృద్ధి చేసినవారవుతారు. కాబట్టి, వీటిని ఎక్కువగా తీసుకోండి. గట్ హెల్త్‌ని కాపాడుకోండి.

### చిరుధాన్యాలు

మనం తినే ఆహారం గురించి చాలా సార్లు ఎన్నో విధాలుగా ఆలోచిస్తాం. వైట్ రైస్ తింటే మంచిదా, బ్రౌన్ రైస్ మంచిదా, హోల్ వీట బ్రెడ్ మంచిదా, వైట్ బ్రెడ్ మంచిదా అని.. అయితే, గట్ హెల్త్‌ని కాపాడాలనుకునేవారు వీటన్నింటిని దాటి చక్కగా హోల్ గ్రెయిన్స్‌ని డైట్‌లో యాడ్ చేసుకోండి. మన గట్ హెల్త్ బాగుండాలంటే మనకి రోజుకి 25 గ్రాములైనా ఫైబర్ అందాలి. రిఫైండ్ కార్బోహైడ్రేట్స్ అంటే బ్రెడ్ పాస్తా వంటి ఫుడ్స్‌తో పోలిస్తే హోల్‌గ్రెయిన్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉండడమే కాకుండా, పోషకాలు కూడా అధికంగానే ఉంటాయి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వంటివి అదనపు పోషకాలను అందిస్తాయి. గట్ బ్యాక్టీరియా ఫైబర్‌ని కిణ్వ ప్రక్రియ చేసినప్పుడు అవి షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్స్‌ని ఉత్పత్తి చేస్తాయి. ఈ అణువులు పెద్దప్రేగు లైనింగ్ కణాలలో సరైన పనితీరుని ప్రోత్సహిస్తాయి. మొత్తంగా హోల్ గ్రెయిన్స్ తింటే మన శరీరానికి పోషకాలు అందడమే కాకుండా గట్ హెల్త్ మెరుగ్గా మారుతుంది.

### అవకాడో

అవకాడో అనేది ఫైబర్, పొటాషియం వంటి ముఖ్య పోషకాలతో నిండిన సూపర్ ఫుడ్. ఇది హెల్దీ జీర్ణ పనితీరుని ప్రోత్సహిస్తుంది. లో ఫ్రక్టోజ్ ఫుడ్. కాబట్టి, గ్యాస్‌ని పెంచదు. అయితే, అవకాడోలు తిన్నప్పుడు వాటిని పరిమాణాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఎందుకంటే, వీటిలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, కొవ్వు కూడా ఎక్కువగానే ఉంటుంది. కాబట్టి, మితంగా తీసుకోవాలి.

## సచిన్ టెండుల్కర్ తర్వాత
# అంతటి ‘అద్భుతం’ అతడే!

స్పోర్ట్స్ న్యూస్,ఏప్రిల్ 09 (క్రాంతిన్యూస్ ):ప్రియాన్ష్ ఆర్య.. 24 ఏళ్ల ఈ ఢిల్లీ కుర్రాడి పేరు క్రికెట్ వర్గాల్లో మారుమ్రోగిపోతోంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో కేవలం 39 బంతుల్లోనే ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ శతకం బాదాడు. తద్వారా ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగంగా సెంచరీ చేసిన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు.

చెన్నైతో మ్యాచ్‌లో మొత్తంగా 42 బంతులు ఎదుర్కొన్న ప్రియాన్ష్ ఆర్య .. ఏడు ఫోర్లు, తొమ్మిది సిక్సర్ల సాయంతో ఏకంగా 103 పరుగులు సాధించాడు. 245కు స్ట్రైక్‌రేటుతో దంచికొట్టి చెన్నైపై పంజాబ్ కింగ్స్ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. 88 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును తన సంచలన ఇన్నింగ్స్‌తో గట్టెక్కించిన తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది.



ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధు ప్రియాన్ష్ ఆర్యను ఆకాశానికెత్తాడు.

టీమిండియా దిగ్గజం, బ్యాటింగ్ లెజెండ్ సచిన్ టెండుల్కర్ తర్వాత అంతటి అద్భుతాన్ని ఇప్పుడే చూశానంటూ అతడిని కొనియాడాడు. మైదానం నలుదిశలా షాట్లతో హోరెత్తించాడని.. సీఎస్‌కేలో ఉన్న ప్రపంచస్థాయి బౌలర్లను కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్న తీరు అమోఘమని ప్రశంసించాడు.

“ప్రియాన్ష్ ఆర్య... టీమిండియాకు సుదీర్ఘకాలం పాటు ఆడగల సత్తా ఉన్న ఆటగాడు. సచిన్ టెండుల్కర్ తర్వాత.. విపత్కర పరిస్థితుల్లో అంత గొప్పగా ఆడిన రెండో ఆటగాడు ఇతడే. సచిన్ తర్వాత నేను చూసిన అద్భుతం ఇతడే.

క్లిష్ట పరిస్థితుల్లో మేటి బౌలర్లను ఎదుర్కొంటూ సెంచరీ చేయడం సామాన్యమైన విషయం కాదు. అది కూడా ఇంచుమించు 250 స్ట్రైక్‌రేటుతో శతక్కొట్టడం ఊహకు అందని విషయం. శ్రేయస్ అయ్యర్, నేహాల్ వధేరా, ప్రభ్‌సిమ్రన్ సింగ్ అవుటైన తర్వాత.. ఒంటిచేత్తో పంజాబ్‌ను ఆదుకున్నాడు. పాయింట్, కవర్స్.. ఒక్కటేమిటి మైదానం అన్ని వైపులకు బంతిని తరలిస్తూ సిక్సర్ల వర్షం కురిపించాడు. పతిరణ, జడేజా, అశ్విన్, నూర్ అహ్మద్ వంటి బౌలర్లను ఏమాత్రం లెక్కచేయకుండా ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఓడిపోతుందనుకున్న మ్యాచ్‌లో పంజాబ్‌ను గెలిపించాడు” అని నవజ్యోత్ సింగ్ సిద్ధు ప్రియాన్ష్ ఆర్యపై ప్రశంసల జల్లు కురిపించాడు. సోషల్ మీడియా వేదికగా పంచుకున్న వీడియోలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు.

## ఇంతకంటే చెత్తగానే ప్రవర్తించారు..
# అతడు చేసిన తప్పేంటి?.. ఎందుకు ఈ ‘శిక్ష’లు?

స్పోర్ట్స్ న్యూస్,ఏప్రిల్ 09 (క్రాంతిన్యూస్ ): లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ రాఠీ కి న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సైమన్ డౌల్ అండగా నిలిచాడు. రాఠీ విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వ్యవహరిస్తున్న తీరు సరికాదని విమర్శించాడు. కాగా ఢిల్లీకి చెందిన దిగ్వేశ్‌ను ఐపీఎల్-2025 మెగా వేలంలో లక్నో రూ. 30 లక్షల ధరకు కొనుగోలు చేసింది.

25 ఏళ్ల ఈ రైటార్మ్ లెగ్ బ్రేక్ స్పిన్నర్‌పై నమ్మకంతో సీజన్‌లో తమ తొలి మ్యాచ్‌లోనే తుదిజట్టులో అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ సందర్భంగా అరంగేట్రంలోనే దిగ్వేశ్ రెండు వికెట్లు తీసి మేనేజ్‌మెంట్ అంచనాలు నిజం చేశాడు.



### నోట్‌బుక్’ సంబరాలు

ఆ తర్వాత కూడా రాణించిన దిగ్వేశ్ పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ సందర్భంగా సెలబ్రేషన్స్ చేసుకున్న తీరు వైరల్ అయింది. బ్యాటర్‌ను అవుట్ చేయగానే.. అతడి దగ్గరికి వెళ్లి నోట్‌బుక్‌లో వికెట్ నంబర్ రాసుకుంటున్నట్లుగా కాస్త అతిగా సెలబ్రేట్ చేసుకున్నాడు. దీంతో ఐపీఎల్ పాలక మండలి.. ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యవహరించాడంటూ జరిమానా విధించింది.

మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు.. ఓ డీమెరిట్ పాయింట్ జత చేసింది. ఇక ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ సందర్భంగా కూడా దిగ్వేశ్ రాఠీ మరోసారి ఇదే రీతిలో వికెట్ తీసిన సంబరాన్ని సెలబ్రేట్ చేసుకోగా.. ఈసారి మ్యాచ్ ఫీజులో యాభై శాతం కోత విధించడంతో పాటు మరో డీమెరిట్ పాయింట్ అతడి ఖాతాలో చేరింది. మూడోసారి ఇది రిపీట్ అయితే.. మ్యాచ్ నిషేధం ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుంది.

### పచ్చిక మీద సంతకం

ఈ నేపథ్యంలో తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్‌లో మాత్రం దిగ్వేశ్ తన శైలిని మార్చుకున్నాడు. గత రెండు మ్యాచ్‌ల్లో వికెట్ తీసిన అనంతరం ‘నోట్ బుక్’ సంబరాలతో జరిమానా ఎదుర్కొన్న అతడు.. ఈ మ్యాచ్‌లో తన ఆరాధ్య ప్లేయర్ సునీల్ నరైన్ వికెట్ తీసిన అనంతరం భిన్నంగా సంబరాలు జరుపుకొన్నాడు. ఏడో ఓవర్ రెండో బంతికి నరైన్‌ను అవుట్ చేసిన అనంతరం నేల మీద కూర్చొని పచ్చిక మీద సంతకం పెట్టాడు. ఇంతకంటే చెత్తగానే ప్రవర్తించారు.. అతడు చేసిన తప్పేంటి?

ఈ పరిణామాలపై కామెంటేటర్ సైమన్ డౌల్ స్పందించాడు. “ఇలాంటి జరిమానాలను జట్టు యాజమాన్యం కడుతుంది. నాకైతే ఇదేమీ నచ్చడం లేదు. నిజానికి అతడు సెలబ్రేషన్స్ చేసుకున్న తీరు చూసి నాకు ముచ్చటేసింది. అసలు అతడు చేసిన తప్పేంటి?

ఇంతకంటే చెత్తగానే ప్రవర్తించారు.. అతడు చేసిన తప్పేంటి?భారత క్రికెటర్లలో చాలా మంది సీనియర్లు ఇంతకంటే అధ్వానంగా సెలబ్రేట్ చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. కానీ వాళ్లకు మాత్రం ఎప్పుడూ జరిమానా వేయలేదు. కానీ ఈ యువ ఆటగాడి పట్ల మాత్రం ఎందుకు ఈ వివక్ష?..

నోట్‌బుక్ సంబరాలను తప్పుపట్టడం ఎంత మాత్రం సరికాదు” అని డౌల్ క్రిక్‌బజ్ షోలో తన అభిప్రాయాలు పంచుకున్నాడు. కాగా ఇప్పటి వరకు ఐపీఎల్‌లో ఐదు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న దిగ్వేశ్ సింగ్ రాఠీ ఏడు వికెట్లతో సత్తా చాటాడు. మరోవైపు.. లక్నో జట్టు ఇప్పటిదాకా ఆడిన ఐదు మ్యాచ్‌లలో మూడు గెలిచింది.

# క్రాంతిన్యూస్

స్పోర్ట్స్ న్యూస్,ఏప్రిల్ 09 (క్రాంతిన్యూస్ ): అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచకప్ టోర్నమెంట్‌లో మంగళవారం భారత షూటర్లు అదరగొట్టారు. రెండు స్వర్ణ పతకాలతో సత్తా చాటుకున్నారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 18 ఏళ్ల సురుచి ఇందర్ సింగ్... పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో విజయ్‌వీర్ సిద్ధూ పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో సురుచి 244.6 పాయింట్లు స్కోరు చేసి అగ్రస్థానాన్ని దక్కించుకుంది.



సురుచి ధాటికి చైనా ద్వయం కియాన్ వె 241.9 పాయింట్లతో రజతం దక్కించుకోగా... డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ జియాంగ్ రాన్‌జిన్ 221 పాయింట్లతో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. 41 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్‌లోనూ సురుచి తన ఆధిపత్యం చాటుకుంది. సురుచి 583 పాయింట్లు స్కోరు చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. భారత స్టార్ షూటర్, పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు నెగ్గిన మనూ భాకర్ నిరాశపరిచింది. మనూ 574 పాయింట్లు స్కోరు చేసి 13వ స్థానంతో సంతృప్తి పడి ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. భారత్‌కే చెందిన మరో షూటర్ సయం 572 పాయింట్లతో 17వ స్థానంలో నిలిచింది.

ఆరుగురు షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్ ఫైనల్లో విజయ్‌వీర్ సిద్ధూ 29 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచాడు. ప్రపంచకప్ చరిత్రలో 22 ఏళ్ల విజయ్‌వీర్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలవడం ఇదే తొలిసారి. రికియార్డో మజెట్టి (ఇటలీబీ 28 పాయింట్లు) రజతం నెగ్గగా... యాంగ్ యుహావో (చైనాబీ 23 పాయింట్లు) కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు.

24 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో విజయ్‌వీర్ 579 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. భారత్‌కే చెందిన గుర్‌ప్రీత్ సింగ్ 575 పాయింట్లతో 10వ స్థానంలో, అనీశ్ 570 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచారు. ప్రస్తుతం భారత్ 4 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యంతో కలిపి మొత్తం 6 పతకాలతో అగ్రస్థానంలో ఉంది.

# భారత జట్టులో శ్రీ చరణి

స్పోర్ట్స్ న్యూస్,ఏప్రిల్ 09 (క్రాంతిన్యూస్ ): ఈనెలలో శ్రీలంక ఆతిథ్యమివ్వనున్న మహిళల ముక్కోణపు వన్డే క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత జట్టును ప్రకటించారు. 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నల్లపురెడ్డి శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్ (మధ్యప్రదేశ్), కాశ్వీ గౌతమ్ (పంజాబ్)లకు తొలిసారి జాతీయ జట్టులో చోటు లభించింది.



గాయం కారణంగా పేస్ బౌలర్లు రేణుక సింగ్, టిటాస్ సాధు, పూజ వస్త్రకర్‌లను ఎంపిక చేయలేదని బీసీసీఐ ప్రకటించింది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో విశేషంగా రాణించినప్పటికీ ఓపెనర్ షఫాలీ వర్మను సెలెక్టర్లు మరోసారి పట్టించుకోకపోవడం గమనార్హం.

వైఎస్ఆర్ కడప జిల్లా యర్రగుంట్ల మండలం యర్రంపల్లె గ్రామానికి చెందిన 20 ఏళ్ల శ్రీ చరణి గత నెలలో ముగిసిన డబ్ల్యూపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఎడంచేతి వాటం స్పిన్నర్ అయిన శ్రీ చరణి రెండు మ్యాచ్‌లు ఆడి నాలుగు వికెట్లు పడగొట్టింది. భారత జట్టులో చోటు దక్కించుకున్న శ్రీ చరణికి వైఎస్ఆర్ జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు భరత్ రెడ్డి, కార్యదర్శి రెడ్డి ప్రసాద్, మహిళల విభాగం కో ఆర్డినేటర్ విష్ణుమోహన్ రావు అభినందనలు తెలిపారు.

భారత్, శ్రీలంక, దక్షిణాఫ్రికా జట్లు పాల్గొనే ముక్కోణపు వన్డే టోర్నీ ఏప్రిల్ 27 నుంచి మే 11వ తేదీ వరకు కొలంబోలో జరుగుతుంది. డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో మూడు జట్లు నాలుగు మ్యాచ్‌ల చొప్పున ఆడతాయి. టాప్-2లో నిలిచిన రెండు జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ టోర్నీలోని అన్ని మ్యాచ్‌లు కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియంలో జరుగుతాయి.


KR TV క్రాంతి
గురువారం 10 ఏప్రిల్ 2025

# సినిమా న్యూస్

epaper.krtvnews.com



## ‘ఇంద్ర’ తేదీకి ‘విశ్వంభర’?



మెగాస్టార్ చిరంజీవి ‘విశ్వంభర’తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ‘బింబిసార’ ఫేమ్ వశిష్ఠ మల్లిడి తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. త్రిష కథానాయిక. ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా జులై 24న థియేటర్లలోకి రానున్నట్లు సమాచారం. గతంలో ఇదే తేదీకి చిరు నుంచి ‘ఇంద్ర’ లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రం వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇది సెంటిమెంట్ పరంగానూ కలిసొచ్చే అవకాశం ఉండటంతో చిత్ర బృందం ఆ తేదీనే తీసుకొచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఈ నెల 12న తొలి గీతాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది . ఇది రాముడిపై సాగే భక్తి గీతమని.. దీంట్లో చిరుతో పాటు సాయిదుర్గా ఆడిపాడినట్లు సమాచారం. సోషియో ఫాంటసీ అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమా.. చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా నిలవనుంది. దీనికి ఎం.ఎం.కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఛోటా కె.నాయుడు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

## క్రిష్’ ఫ్రాంచైజీలో రీఎంట్రీ

‘క్రిష్’ ఫ్రాంఛైజీ చిత్రాలు బాలీవుడ్‌లో బాక్సాఫీస్ రికార్డులు సృష్టించాయి. ఈ సిరీస్‌లో భాగంగా త్వరలో ‘క్రిష్-4’ తెరకెక్కనుంది. ఈ చిత్రానికి హృతిక్‌రోషన్ దర్శకత్వం వహిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. నాలుగో భాగాన్ని టైమ్ ట్రావెల్ కథాంశంతో దాదాపు 700కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో హృతిక్‌రోషన్ త్రిపాత్రాభినయంలో కనిపిస్తారని తెలుస్తున్నది. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఇప్పటికే క్రిష్ ఫ్రాంఛైజీలో భాగమై మంచి పేరు తెచ్చుకున్న ప్రీతిజింతా..నాలుగో పార్ట్‌లో నటించనుందని తెలిసింది.

గత కొన్నేళ్లుగా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్న ప్రీతిజింతా ‘క్రిష్-4’ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనుందని తెలిసింది. ప్రియాంకచోప్రా, వివేక్ ఒబెరాయ్, రేఖా తదితరులు ఈ నాలుగో భాగంలో నటించనున్నారని సమాచారం. ప్రస్తుతం ‘వార్-2’ షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నారు హృతిక్‌రోషన్. ఇది పూర్తయిన వెంటనే ‘క్రిష్-4’ను సెట్స్‌పైకి తీసకెళ్తారని తెలిసింది.

## డ్రాగన్ సెట్స్‌లోకి వచ్చేది అప్పుడే..
## ఎన్టీఆర్ -నీల్ మూవీ బిగ్ అప్‌డేట్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. %NTRNeel అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్.




ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడు అని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.


## టాలీవుడ్ కమెడియన్ సప్తగిరికి మత్ృవియోగం



టాలీవుడ్ హాస్య నటుడు సప్తగిరి కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. సప్తగిరి తల్లి చిట్టెమ్మ మంగళవారం (ఏప్రిల్ 8) నాడు కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మంగళవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ మేరకు సప్తగిరి సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ప్రకటించారు. తన తల్లి అంతిమ సంస్కారాలు బుధవారం తిరుపతిలో జరగనున్నట్లు తెలిపారు. సప్తగిరికి ఈ ఘటన తీవ్ర దుఃఖాన్ని మిగిల్చిందని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని సినీ ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## ‘కన్నప్ప’ రిలీజ్ డేట్.. ప్రకటించిన
## యూపీ సీఎం యోగి

మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప . ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ఈ సినిమాను మొదటగా ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అనుకొన్ని కారణాల వలన ఈ సినిమా వాయిదా పడింది. అయితే తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మళ్లీ ప్రకటించారు మేకర్స్.




ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను బుధవారం కలిసిన కన్నప్ప టీం.. యోగి చేతుల మీదుగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. రిలీజ్ డేట్ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం సీఎం యోగి మూవీ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## పరోక్షంగా విజయ్ పేరు ప్రస్తావిస్తూ ప్రశ్న.. తమన్నా ఎలా బదులిచ్చారంటే..?

‘ఓదెల 2’ ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్నారు నటి తమన్నా . తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ (విజయ్ వర్మ) పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించింది. దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు.సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీగా ‘ఓదెల 2’ సిద్ధమైంది. ఈ సినిమా సరికొత్త ట్రైలర్ విడుదల కార్యక్రమం మంగళవారం సాయంత్రం ముంబయిలో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో తమన్నాతోపాటు ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. “మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం (హిందీలో విజయ్) సాధించాలనుకుంటున్నారా?” అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. “మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీ (మీడియా)పై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారు” అని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించడానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు.అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. “జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలనుకుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుంది” అని ఆమె చెప్పారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com